# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## అగ్రిసెట్ - 2021

## విత్తన సాంకేతిక పరిజ్ఞానం

1. శ్వాసించే వేళ్ళు ఎందులో ఉంటాయి (బి)
ఎ. వాండా బి. రైజోఫోరా
సి. టీనోస్పోరా డి. టీనియోఫిలమ్

2. ఏ పత్ర రూపాంతరాలలో పత్ర వృంతం గాని ద్వితీయ విన్యాసాక్షాలు గాలి బల్ల పరువుగా ఆకుపచ్చని పత్రం వంటి నిర్మాణంగా మారి కిరణజన్య సంయోగక్రియ జరుపుకుంటాయి (బి)
ఎ. పొలుసాకులు బి. ప్రభాసనం
సి. కంటకాలు డి. బోను పత్రాలు

3. ఏ పంటలో కీలాగ్రం రెండు తమ్మెలుగా చీలి ఉంటుంది (డి)
ఎ. కంది బి. జొన్న
సి. వేరుశనగ డి. మొక్కజొన్న

4. తరుచుగా పరపరాగ సంపర్కం జరుపుకునే లెగ్యుమినేసికి చెందిన పంట (సి)
ఎ. పెసర బి. మినుము
సి. కంది డి. వేరుశనగ

5. బీజరంధ్రం దగ్గర తెల్లని దూది వంటి నిర్మాణం ఏ పంటలో ఉంటుంది (డి)
ఎ. మినుము బి. వేరుశనగ
సి. గుమ్మడి డి. ఆముదం

6. మంజీర రకం ఏ పంటకు చెందినది (డి)
ఎ. నువ్వులు బి. ప్రత్తి
సి. మిరప డి. కుసుమ

7. అమెరికన్ కాటన్‌లో క్రోమెజోముల సంఖ్య (బి)
ఎ. 26 బి. 52
సి. 48 డి. 60

8. పుచ్చకాయ శాస్త్రీయ నామము (డి)
ఎ. కుకుర్బిటా పెపో బి. లుఫ్ఫా ఎక్యుటాంగులా
సి. లాజినేరియా వల్గారిస్ డి. సిట్రుల్లస్ వల్గారిస్

9. మకుటదళో పరిస్థిత మరియు పరాగకోశ సంయుక్త స్థితి ఏ పంటలో ఉంటుంది (ఎ)
ఎ. ప్రత్తి బి. ప్రొద్దుతిరుగుడు
సి. చెరుకు డి. వరి

10. కణాంతర్గత జీర్ణక్రియలో ప్రముఖ పాత్ర వహించే కణాంగం (బి)

ఎ. గాల్గి సంక్లిష్టం | బి. లైసోజోములు
సి. పెరాక్సిజోములు | డి. గ్లై ఆక్సిజోములు

11 భిన్న రూపక విభజనలో జన్యు మార్పిడి ఏ దశలో జరుగుతుంది (బి)

ఎ. జైగోటీన్ | బి. పాకీటీన్
సి. డిప్లోటీన్ | డి. డయాకైనసిస్

12. సంవృత సంయోగ పుష్పాలు ఎందులో ఉంటాయి (ఎ)

ఎ. కొమ్మలినా బెంగాలెన్సిస్ | బి. ఒరైజా సటైవా
సి. హీలియాంతస్ ఆనస్ | డి. సోరగమ్ వలగేర్

13 దీర్ఘకాలిక రక్షక పత్రావళి ఉన్న మొక్కలు (బి)

ఎ. క్యాబేజి | బి. టమాటో
సి. బీరకాయ | డి. ఆముదం

14 సంయోజితాల రకాల నిర్వహణకు ఏ పద్దతిని అనుసరిస్తారు (బి)

ఎ. శుద్ధ వంశక్రమం | బి. విశాల వరణం
సి. సంకరణం | డి. క్లోనల్ పద్ధతి

15 ద్వితీయ పురస్థాపన ద్వారా మన దేశంలో విడుదలైన రకం (సి)

ఎ. ఐర్- 8 | బి. సోనారా-64
సి. కళ్యాణ సోనా | డి. టియన్-1

16. నికోటినియా టబాకం లో ఉండే క్రోమోజోముల సంఖ్య (సి)

ఎ. 20 | బి. 52
సి. 48 | డి. 80

17 జీవ పదార్ధం అనే పదాన్ని నామకరణం చేసినది ఎవరు (బి)

ఎ. రాబర్ట్ హుక్ | బి. పర్కింజి
సి. వాన్‌మెల్ | డి. హాఫ్ మెయిస్టర్

18. మొక్కజొన్న హైబ్రిడ్‌ల విత్తన పురస్థాపన రేటు (సి)

ఎ. 90% | బి. 82 %
సి. 100 % | డి. 50 %

19. విత్తోనోత్పత్తి క్షేత్రాల మధ్య సరయిన అంతరదూరం పాటించకపోతే ఈ క్రింద పేర్కొన్న ఏ నాణ్యత ప్రమాణం దెబ్బతినే అవకాశం ఉంది. (ఎ)

ఎ. జన్యుస్వచ్ఛత | బి. మొలక శాతం
సి. భౌతిక స్వచ్ఛత | డి. విత్తన తేజం

20. ఈ క్రింద పేర్కొన్న ఏ పంటలో స్వయంవిరుద్ధత ను గమనించవచ్చు (డి)

ఎ. మిరప బి. వరి

సి. పెసర డి. ఆవాలు

21. “ఎ” లైను యొక్క జన్యుస్థితి (ఎ)

ఎ. S(rfrf) బి. F(rfrf)

సి. F(RfRf) డి. S(RfRf)

22 పంట కోసిన తర్వాత వచ్చిన విత్తన పరిమాణాన్ని తెలియచేసే బ్రీడర్ విత్తనోత్పత్తి ఫారం (డి)

ఎ. BSP II బి. BSP I

సి. BSP V డి. BSP IV

23. పరపరాగ సంపర్కపు పంటలో 5-6 తరాల వరకు కృత్రిమంగా ఆత్మపరాగ సంపర్కాన్ని జరిపితే --- ను పొందవచ్చు (బి)

ఎ. ఏక సంకరణాలు బి. వంశక్రమాలు

సి. సంయుక్తాలు డి. సంయోజితాలు

24. కాలిఫ్లవర్‌లో పుష్పవిన్యాసం అభివృద్ధికి దోహదపడే ప్రక్రియ (సి)

ఎ. గడ్డకొత పెట్టుట బి. నిలువు కోత

సి. పువ్వు స్కూపింగ్ డి. అడ్డ కోత

25. బెండలో ఈ క్రింది పేర్కొన్న ఏ తెగులు సోకిన మొక్కల్ని బెరుకులతో పాటు ఏరివేయాలి. (బి)

ఎ. బూడిద తెగులు బి. పల్లాకు తెగులు

సి. ఎండు తెగులు డి. ఆకు మాడు తెగులు

26. టమాటాలో విత్తన సేకరణకు వాడే ఆమ్లం (ఎ)

ఎ. హైడ్రోక్లోరిక్ ఆమ్లం బి. నైట్రిక్ ఆమ్లం

సి. సల్ఫ్యూరిక్ ఆమ్లం డి. పర్క్లోరిక్ ఆమ్లం

27. ప్రత్తిలో ఎంత శాతం పరపరాగ సంపర్కం జరుగుతుంది (సి)

ఎ. 80-90% బి. 5-10%

సి. 5-50 % డి. 60-75 %

28. ఈ క్రింద పేర్కొన్న ఏ పంటలో బాహ్యస్వచ్ఛత సర్టిఫైడ్ విత్తనాన్నికి 97 % గా నిర్ణయించారు (డి)

ఎ. మొక్కజొన్న బి. ప్రొద్దుతిరుగుడు

సి. జొన్న డి. నువ్వులు

29. పెసర లో కనిష్ఠ విత్తన మొలక శాతం ఎంత ఉండాలి (సి)

ఎ. 85 బి. 70

సి. 75 డి. 80

30. ఆముదం సంకర విత్తనోత్పత్తిలో పాటించాల్సిన పంక్తుల నిష్పతి (డి)

ఎ. 4:2 బి. 6:2

సి. 3:1 డి. 4:1

31. మొక్కజొన్న వంశక్రమాల కనిష్ఠ విత్తన మొలక శాతం (సి)

ఎ. 90 బి. 85

సి. 80 డి. 95

32. ఈ క్రింది పంటలో కణుపుల సంఖ్య కణపుల మధ్య దూరం మరియు మైనపు పూత ఆధారంగా బెరకుల ఏరివేత చేపడుతారు (సి)

ఎ. వేరుశనగ బి. ప్రొద్దుతిరుగుడు

సి. ఆముదం డి. నువ్వులు

33. విత్తన చట్టంలో పొందు పరచిన ఏ ప్రకరణ ప్రకారం ఇతర దేశాలలో ఉన్న విత్తన ధృవీకరణ సంస్థలను గుర్తించవచ్చు. (సి)

ఎ. 8 వ ప్రకరణ బి. 9 వ ప్రకరణ

సి. 18 వ ప్రకరణ డి. 23 వ ప్రకరణ

34. నూతన విత్తన బిల్లు 2004 లో విత్తన అమ్మకాల క్రమబద్ధీకరణను ఏ చాప్టర్ లో పొందుపరిచారు (బి)

ఎ. చాప్టర్ -3 బి. చాప్టర్ -4

సి. చాప్టర్ -5 డి. చాప్టర్ -6

35. ఈ క్రింద పేర్కొన్న ఏ పంటలో పొటాషియం హైడ్రాక్సైడ్ బ్లీచ్ పరీక్ష ద్వారా విత్తన జన్యుస్వచ్ఛతను నిర్ధారించవచ్చు (బి)

ఎ. వరి బి. జొన్న

సి. లూపినస్ డి. సోయాచిక్కుడు

36. విత్తన వ్యాపారం చేయుటకు క్రింద పేర్కొన్న ఎవరి అనుమతి అవసరం (ఎ)

ఎ. రిజిష్టరింగ్ ఆథారిటి బి. అప్పిలెట్ ఆథారిటి

సి. విత్తన ఇన్స్పెక్టర్ డి. విత్తన దృవీకరణ ఆఫీసర్

37. విత్తన ధృవీకరణ సంఘాల అధికారిక కూటమి స్థాపించబడిన సంవత్సరం (సి)

ఎ. 1915 బి. 1917

సి. 1919 డి. 1921

38. క్లోరాన్ని ఎక్కువగా తట్టుకొనే పండ్ల మొక్కలు (బి)

ఎ. పీర్ బి. రేగు

సి. లిట్చి డి. ఫాల్సా

39. ఈ క్రింది వాటిలో గైనో డైయిషియస్ బొప్పాయి రకం (డి)

ఎ. కో-2 బి. పూసాడ్వార్ఫ్

సి. వాషింగ్టన్ డి. కూర్గ్ హనీడ్యు

40. డిస్‌బడ్డింగ్‌ను ఏ పూల మొక్కలలో చేయటం వలన నాణ్యమైన పెద్ద పువ్వులువస్తాయి (డి)

ఎ. బంతి బి. గులాబి

సి. కనకాంబరం డి. చామంతి

41. థయోయూరియాను ఉపయోగించి ఏ పండ్ల విత్తన నిద్రావస్థను తొలగించవచ్చు (డి)

ఎ. రేగు బి. నేరేడు

సి. సీతాఫలం డి. పీచ్

42. ఎక్కువ కాల్షియం ఉన్న పండ్లు (డి)

ఎ. మామిడి బి. బొప్పాయి

సి. జామ డి. లిట్చి

43 వేరు ముక్కల ద్వారా ప్రవర్ధనం అయ్యే మొక్కలకు ఉదాహరణ (బి)

ఎ. చామంతి బి. టేకు

సి. కెలంబో డి. ఆలివ్

44 ప్రథమ మూలాన్ని కప్పే కవచాన్ని ఏమంటారు (బి)

ఎ. ఎపికొటైల్ బి. కొలియొరైజా

సి. కోలియెప్టైల్ డి. హైపోకోటైల్

45 విత్తన లాట్ పరిమాణం 2100 కేజీలు నుండి శాంప్లింగ్ ఉధృతిని అనుసరించి కనీసం ఎన్ని ప్రాథమిక నమూనాలు సేకరించాలి (బి)

ఎ. 5 బి. 7

సి. 10 డి. 40

46 నూనె గింజల పంటలో విత్తన తేమ పరీక్షకు ఎంత ఉష్ణోగ్రత లో ఎన్ని గంటల వరకు నమూనాలను ఎండ బెట్టాలి (ఎ)

ఎ. $103^0$ సి, 17 గం బి. $130^0$ సి, 4 గం

సి. $103^0$ సి, 5 గం డి. $130^0$ సి, 1 గం

47. ప్రొద్దుతిరుగుడులో నిద్రావస్థను తొలగించటం కోసం ఈ క్రింద పేర్కొన్న ఏ పద్ధతిని ఉపయోగించవచ్చు (ఎ)

ఎ. 400 పిపిఎమ్ ఇథిరిల్ బి. 200 పిపిఎమ్ ఇథిరిల్

సి. 1 % $KNO_3$ డి. 0.6% థయో యూరియా

48. విత్తనాలకు ఈ క్రింద పేర్కొన్న ఏ పూత పదార్థాలను ఉపయోగించి విత్తనాలకు అవసరమైన నీటిని అందిచవచ్చు (సి)

ఎ. $ZnSO_4$ బి. కాల్షియంపెరాక్సైడ్

సి. మెగ్నీషియం కార్బోనేట్ డి. 1,4, నాఫ్తాలిన్ అన్ హైడ్రైడ్

49. మొక్కజొన్న లో విత్తన సామర్థ్యం తెలుసుకొనుటకు ఉపయెగించే పరీక్ష (ఎ)

ఎ. కోల్డ్‌టెస్ట్ బి. కూల్‌టెస్ట్

సి. బ్రిక్ గ్రేవల్ పరీక్ష డి. హాట్ వాటర్ పరీక్ష

50. ప్రొద్దుతిరుగుడు లో నిద్రావస్థ ఎన్ని రోజులు ఉంటుంది (ఎ)

ఎ. 10-50 రోజులు బి. 60-70 రోజులు

సి. 80-90 రోజులు డి. 100-120 రోజులు

51. కృత్రిమంగా విత్తనాలను ఆరబెట్టె పద్ధతిలో పరోక్షంగా వేడిని సరఫరా చేసే విధానంలో ఉపయోగించే ఇంధనం (ఎ)

ఎ. కిరోసిన్ బి. మీథేన్

సి. లిక్విడ్ ప్రొపేన్ డి. హైడ్రోజన్

52 సజ్జ విత్తన ప్రాసెసింగ్‌కు ఉపయెగించే టాప్ మరియు బాటమ్ స్క్రీన్ సైజులు (ఎ)

ఎ. 3.25, 1.3 మి.మీ బి. 2.8, 1.8 మి.మీ.

సి. 4.75, 2.1 మి.మీ డి. 3.75, 1.5 మి.మీ.

53. స్పెసిఫిక్ గ్రావిటీ సెపరేటర్ లో డెక్ పై విత్తనం ప్రయాణించే వేగాన్ని నియంత్రించేది (సి)

ఎ. గాలి ఘనపరిమాణం బి. సైడ్ స్లోపు

సి. ఎండ్ స్లోపు డి. ఊగే వేగం

54. ప్రోసెసింగ్ ప్లాంట్ యొక్క లేఅవుట్ ప్లానింగ్‌కు విరివిగా ఉపయోగించే పద్ధతి (ఎ)

ఎ. స్కేల్ డ్రాయింగ్ బి. స్కేలు మోడలు

సి. స్కేల్ టెంప్లేట్ డి. స్కేలు డిజైన్

55. ఈ క్రింద వాటిలో నిరంతరాయంగా కదిలే ఎండ బెట్టు పరికరం (బి)

ఎ. బ్యాచ్ డ్రయింగ్ బి. LSU డ్రయర్లు

సి. లెయిర్ ఇన్ బిన్ డ్రయింగ్ డి. వాగన్ డ్రయింగ్

56 చిన్న విత్తనాల ప్యాకింగ్ కు ఉపయెగపడే బ్యాగింగ్ పరికరం (సి)

ఎ. మాన్యువల్ వెయింగ్ బి. సెమి ఆటోమ్యాటిక్

సి. ఆటోమ్యాటిక్ స్కేలు డి. బ్యాగ్ సీవింగ్

57. రెఫ్రిజరేషన్ తో ఏమి ఉపయోగించినప్పుడు విత్తన నిల్వ సమర్ధవంతంగా ఉంటుంది (సి)

ఎ. డెసికంట్‌లు బి. ఇన్సులేషన్

సి. డీహ్యూమిడిఫికేషన్ డి వెంటిలేషన్

58 రైతు స్థాయి లో ఉపయెగపడే డబుల్ లేయర్డ్ పాలిథీన్ లైన్డ్‌బ్యాగ్ బిన్ యొక్క విత్తన నిల్వ సామర్థ్యం (డి)

ఎ. 250 కేజి బి. 150 కేజి

సి. 200 కేజి డి. 500 కేజి

59 పప్పు దినుసుల విత్తనాలు ఫ్యూమిగేషన్ చేసినప్పుడు విత్తనంలోని తేమ శాతం ఎంత కన్నా తక్కువగా ఉండాలి (డి)

ఎ. 10 % బి. 18%

సి. 15 % డి. 12 %

60. తేమ సమతుల్యత లో Phase -1 కి సంబంధించి సరియైనది కానిది (డి)
ఎ. విత్తనాలను బాగా అంటిపెట్టుకుని ఉండే తేమను సూచిస్తుంది
బి. తేమ విత్తన కణజాలంలో బంధింపబడి ఉంటుంది
సి. తేమను విత్తనాన్ని నాశనం చేయకుండా తొలగించలేము
డి. తేమను ఎండ బెట్టటం వలన సులభంగా తొలగించవచ్చు

61. మాక్రోఫోమినా ఆశించటం వలన ఏ పంటలో విత్తనాల నూనె శాతం తగ్గి ఫ్రీ కొవ్వుకణాలు పెరుగుతాయి (బి)
ఎ. సోయాచిక్కుడు
బి. ప్రొద్దుతిరుగుడు
సి. వేరుశనగ
డి. నువ్వులు

62. ఎక్కువ ఉష్ణోగ్రతలను తట్టుకునే పురుగులు (డి)
ఎ. ట్రైబోలియం కన్ఫ్యునం
బి. సిటోఫిలస్ ఒరైజే
సి. ప్లోడియా ఇంటర్‌పంక్టెల్లా
డి. లాసియెడర్మసెర్రికార్ని

63. మిరప విత్తనాలను ఏ మందుతో విత్తన శుద్ధి చేసినట్లైతే రసం పీల్చే పురుగుల నుండి కాపాడవచ్చు (డి)
ఎ. మలాథియాన్
బి. థైటాక్స్
సి. కార్బోసల్ఫాన్
డి. ఇమిడాక్లోప్రిడ్

64. చామంతి నుంచి తయారు చేసే పురుగు నాశినిలు (సి)
ఎ. కార్బమేట్స్
బి. క్లోరినేటేడ్ హైడ్రోకార్బన్స్
సి. పైరిత్రిన్స్
డి. ఆర్గానో ఫాస్ఫేట్స్

65. కూరగాయలలో ఏ తెగులు నివారించుటకు ట్రైకోడెర్మా విరిడితో విత్తనశుద్ధి చేయాలి (ఎ)
ఎ. ఎండు తెగులు
బి. బంక తెగులు
సి. నారుకుళ్ళు తెగులు
డి. కాండం కుళ్ళుతెగులు

66. క్యాబేజి, కాలిఫ్లవర్ లో విత్తనం కుళ్ళిపోవుటకు కారణం (ఎ)
ఎ. జంతోమోనాస్ కాంపెస్ట్రిస్
బి. క్లావిసెప్స్ spp
సి. డైకోప్లెరా ఒరైజా
డి. సెప్టోరియ నోడోరమ్

67. వేరశనగ పంటపై పరిశోధన PJTSAU ఆద్వర్యంలో ఎక్కడ జరుగుతుంది (డి)
ఎ. జగిత్యాల
బి. వరంగల్
సి. తాండూర్
డి. పాలెం

68. 2021 year is declared as _______ by UN General Assembly (ఎ)
ఎ. International year of fruits and vegetables
బి. International year of millets
సి. International year of pulses
డి. International year of plant health

69. MS-Word is an example of (c)
A An Operating System
B A Processing device
C Application Software
D An input device

70 Junk e-mail is also called (a)
A Spam B Spoof
C Sniffer Script D Spool

71 By default, your documents print in_____ mode (b)
A Landscape B Portrait
C Page setup D Print view

72 భారత ప్రభుత్వం 2021-22 వ సంవత్సర వానాకాలానికి మొక్కజొన్న కనీస మద్దతు ధరను ఎంత నిర్ణయించింది? (ఎ)
ఎ. రూ. 1870/- బి. రూ.1868/-
సి. రూ. 1940/- డి. రూ.1960/-

73 ఈ మధ్య కాలంలో ప్రాచుర్యం పొందుతున్న ఎలాంటి వాతావరణ పరిస్థితులకైనా తట్టుకొనే నలుపు రంగు మాంసం గల ఔషధ గుణాలున్న కోడి ఏది? (ఎ)
ఎ. కడక్‌నాథ్ బి. వనరాజ
సి. గిరిరాజ డి. రాజశ్రీ

74 పసుపులో ఈనెల మధ్యభాగం తెల్లగా మారడం ఏ పోషక ధాతు లోప లక్షణం? (ఎ)
ఎ. ఇనుము బి. పొటాష్
సి. జింకు డి. బోరాన్

75 "యాదాద్రి" అనే రకం ఏ పంటకు చెందినది (సి)
ఎ. కంది బి. వరి
సి. పెసర డి. మినుము

76 There is a shop ____ the right corner of this street (b)
a. under b. at
c. on d. in

77. If you have cavities the best solution is ___ your teeth by a dentist (c)
a. to be filled b. fill
c. to fill d. filling up

78. Synonym of FOSTERING (d)
a. Safe guarding b. Neglecting
c. Ignoring d. Nurturing

79. చెరకు లో గడ్డి దుబ్బు తెగులును నివారించేందుకు విత్తన ముచ్చెలను ఏ ఉష్ణోగ్రత (డిగ్రీలసెంటీ గ్రేడ్) వద్ద, ఎంత సమయం (గంటలు) పెట్టాలి. (ఎ)
ఎ. 50, 2 బి. 50, 4
సి. 50, 3 డి. 50, 1

80. విత్తన రోగ శాస్త్రము పై మొదటి అంతర్జాతీయ సదస్సు ఎక్కడ జరిగింది (సి)
ఎ. రోమ్ బి. కేంబ్రిడ్జ్
సి. డెన్మార్క్ డి. నేదర్‌ల్యాండ్స్

81. సజ్జలో ఏ తెగులు వలన విత్తనాలు కొమ్ములుగా అవుతాయి (ఎ)

ఎ. ఎర్గాట్ బి. ఎండు తెగులు

సి. తుప్పు తెగులు డి. స్మట్

82. గోధుమ పంటలో ఇయర్ కాకుల్ అనే వ్యాధిని కలుగ జేయునది (బి)

ఎ. నియావేసియా ఇండికా బి. ఎంగ్వినా ట్రిటిసి

సి. పక్సినియా రికాన్డిటా డి. యుస్టిలాగో ట్రిటిసి

83. వస్తువు యొక్క అదనపు యూనిట్‌ను విక్రయించడం వలన మొత్తం రాబడిలో ఏర్పడిన మార్పు (ఎ)

ఎ. ఉపాంత రాబడి బి. సగటు రాబడి

సి. మొత్తం రాబడి డి. అసలు రాబడి

84. కంది పంటలో ఏ జీవన ఎరువును వాడినప్పుడు ఎండు తెగులు రాకుండా నివారించవచ్చు (బి)

ఎ. రైజోబియం బి. ట్రైకోడెర్మా విరిడి

సి. ఫాస్ఫో బ్యాక్టీరియా డి. అజటో బాక్టర్

85. ఈ క్రింది వాటిలో దేశవాళీ ప్రత్తి రకం ఏది (ఎ)

ఎ. గాసిపియం ఆర్బోరియం బి. గాసిపియం హిర్సుటం

సి. గాసిపియం బార్బిడెన్స్ డి. గాసిపియం ఇండికమ్

86 వరిని పొడి దుక్కిలో విత్తుకొని అవసరాన్ని బట్టి సాగు నీరు ఇచ్చి సాగు చేసుకునే విధానం (సి)

ఎ. డ్రమ్ సీడింగ్ బి. నాటు యంత్రంతో వరిసాగు

సి. ఏరోబిక్ రైస్ డి. శ్రీ వరి పద్ధతి

87. ప్రజల యొక్క వాస్తవ స్థితిగతులను విశ్లేషించుటలో ప్రధానంగా గణాంక నమూనాలపై ఆధారపడకుండా ఖచ్చితమైన సమాచారాన్ని వివిధ రకాల కేంద్రాల నుండి సేకరించే గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం (డి)

ఎ. సమాజ భాగస్వామ్యం బి. పద్ధతుల కలయిక

సి బహుళ బృంద విశ్లేషణ డి. త్రికోణ విధానము

88. ఈ క్రింది నాయకుని ఎంపిక పద్ధతిలో పెద్ద గ్రూపును చిన్న గ్రూపులుగా విభజించి ఒక నాయకుడిని ఎంపికజేసి అతనికి కార్యక్రమ నిర్వహణ బాధ్యత మరియు స్వతాహాగా నిర్ణయము తీసుకోవడంలో స్వేచ్ఛను ఇస్తారు (సి)

ఎ. సెల్ఫ్ డెసిగ్నేటింగ్ టెక్నిక్ బి. చర్చా పద్ధతి

సి. వర్కుషాపు పద్ధతి డి. ఎలక్షన్ పద్ధతి

89. మొక్కలలో కాండానికి బలం మరియు వ్యాధి నిరోధక శక్తి చేకూర్చే పోషకం (బి)

ఎ. ఫాస్ఫరస్ బి. పొటాషియం

సి. నత్రజని డి. కాల్షియం

90. పొడి మందుల వాడకముకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరైన సమాధానం గుర్తించండి (సి)

(i) నీటి కొరత ఉన్న ప్రాంతాలలో వీటిని వాడవచ్చు

(ii) డ్రిఫ్ట్ సమస్య ఉండదు

(iii) వాడటం చాలా సులువు

(iv) దీని యొక్క పరిమాణం 1000 మైక్రాన్స్ కంటే తక్కువ ఉంటుంది

ఎ. i, iii, iv సరైనవి బి. i, ii, iii, iv సరైనవి

సి. i, iii సరైనవి డి. i, ii, iii సరైనవి

91. ప్రత్తిలో ఈ క్రింది కీటకాలు ఆకుల నుండి మాత్రమే రసం పీల్చి పంటను నాశనం చేస్తాయి (సి)

ఎ. తెల్లదోమ, ఎర్రనల్లి, మరకనల్లి, తామరపురుగు

బి. తెల్లదోమ, మరకనల్లి, తామరపురుగు, పచ్చదోమ

సి. పచ్చదోమ, తెల్లదోమ, తామరపురుగు, ఎర్రనల్లి

డి. మరకనల్లి, ఎర్రనల్లి, మురికినల్లి, తెల్లదోమ

92. ఒలిగోనికస్ ఇండికస్ ఏ పంటను ఆశిస్తుంది (డి)

ఎ. వరి బి. ప్రత్తి

సి. మిరప డి. జొన్న

93. కాపర్ కార్బొనేట్ గ్రూప్‌కి చెందిన శిలీంద్రనాశిని (సి)

ఎ. బోర్డో పేస్ట్ బి. చెశంట్ కాంపౌండ్

సి. చౌబటియా పేస్ట్ డి. చార్‌కోల్

94. నానుడు తెగులు ఈ స్పోర్స్ ద్వారా వ్యాపించును (బి)

ఎ. యురిడోస్పోర్లు బి. జూస్పోర్స్

సి. ఊస్పోర్స్ డి. టెల్యూటోస్పోర్స్

95. ఈ క్రింద పేర్కొన్న ఏ ఆవరణమును కీమో ఆవరణము అంటారు (సి)

ఎ. ట్రోపో ఆవరణము బి. స్ట్రాటో ఆవరణము

సి. మీసో ఆవరణము డి. ఐనో ఆవరణము

96. కార్శి తోటలు అనే పదం ఏ పంటకు సంబంధించినది (ఎ)

ఎ. చెఱకు బి. మిరప

సి. పొగాకు డి. ప్రత్తి

97 సోయాచిక్కుడులో మంచి విత్తనాలనుండి దెబ్బతిన్న విత్తనాలను వేరు చేయడానికి ఉపయోగపడే పరికరం (బి)

ఎ. సమతల డిస్క్ సెపరేటర్ బి. సర్పిలాకృతి సెపరేటర్

సి. ఎలక్ట్రిక్ కండక్టివిటి సెపరేటర్ డి. వైబ్రేటరి సెపరేటర్

98. ఐ.సి.ఎ.ఆర్. ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉద్యాన పంటల పరిశోధన సంస్థ (ఐఐహెచ్ఆర్) ఎక్కడ ఉంది? (సి)

ఎ. హైదరాబాద్ బి. చెన్నై

సి. బెంగళూరు డి. న్యూఢిల్లీ

99. కేంద్ర వ్యవసాయ శాఖ అధికారిక లెక్కల ప్రకారం దేశంలో గ్రుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ ఎన్నో స్థానంలో ఉంది? (బి)

ఎ. రెండు

బి. మూడు

సి. మొదటి

డి. నాల్గవ

100 ఐ.సి.ఏ.ఆర్. ఆధ్వర్యంలో జాతీయ కలుపు మొక్కల పరిశోధన సంస్థ ఎక్కడ ఉన్నది (సి)

ఎ. భోపాల్

బి. న్యూఢిల్లీ

సి. జబల్‌పూర్

డి. పాట్నా